VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

306049

నంపుటి 7 • విజయవాడ శనివారం శ్రావణం 4-1880 [జూలై 26-1958] • నంచిక 126

శిఖరాగ్ర స్థాయిలో భద్రతాసమితి సమావేశం
ఆలస్యం చేసేందుకు అమెరికా యత్నం?

వాషింగ్టన్, జూలై 25

శిఖరాగ్ర స్థాయిలో భద్రతా సమితి సమావేశాన్ని ఒకటి రెండు వారాల తరువాతనే జరపాలనీ, ఆ సమావేశానికి ఏ యే దేశాలను ఆహ్వానించాలనే దానిని భద్రతా సమితికే వదలాలనీ ఐసెన్ హోవర్ కృశ్చేవ్‌కి పంపే జవాబులో చెబుతారని తెలుస్తూంది.

భారతదేశానికి రెండు బంగారు పతకాలు
కార్డిఫ్ ఆటల పోటీల్లో

కార్డిఫ్, (వేల్స్) జూలై 25

బ్రిటిష్ కామన్వెల్తు ఆటల పోటీల్లో భారత ఛాంపియన్ ముష్తాక్ సింగ్ 440 గజాల పరుగును 46.6 సెకండులలో ముగించి కొత్త రికార్డు స్థాపించాడు. ఆయన బంగారుపతకం బహూకృతి పొందాడు.

ఈ ఆటల పోటీల్లో భారతదేశం బంగారు పతకం పొందడం ఇదే ప్రథమం.

భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి లీలారామ్ హెప్ బెయిట్ కప్ స్పర్ధాపోటీలో ప్రథమస్థానంలో నిల్చి బంగారు పతకం బహూకృతి పొందారు.

వామపక్షాల పిలుపుపై బొంబాయిలో 5 లక్షల కార్మికుల సమ్మె

రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిరసన సూచకంగా

జౌళిమిల్లుల, భారీ ఇంజనీరింగ్ వర్క్‌షాపుల మూసివేత - రవాణాబంద్

బొంబాయి, జూలై 25

నూట పదిరోజులుగా సమ్మెచేస్తున్న ఆటోమొబైల్ ఫ్యాక్టరీలోని ఆయిదువేల కార్మికులకు సానుభూతిగా నేడు బొంబాయిలోని ఆయిదులక్షలమంది కార్మికులు వామపక్ష ట్రేడ్‌యూనియన్‌ల కార్యాచరణ సమితి పిలుపు ననుసరించి సమ్మెచేశారు.

బొంబాయిలోని ఐదాభారీ ఇంజనీరింగ్ వర్క్‌షాపుల్లో పనిచేసే దాదాపు మూడు లక్షల మంది, జౌళిమిల్లులలో పనిచేసే పదూరు రెండు లక్షలమంది నేడుదయం తమ ఫ్యాక్టరీలనుండి బయటకు వచ్చారు.

బొంబాయి హోడరేవుల్లో పనిచేసే కార్మికులను కూడా, ఎత్తే పనిలోవుండే 20 వేల మందికార్మికులు రాత్రి షిఫ్ట్‌లో కాగానే ఉదయం సమ్మెలో పాల్గొన్నారు. రేవుల్లో పనంతా బంద్ అయింది. సావల నడకకూడా ఆగిపోయింది.

బొంబాయి బస్సు, ట్రామ్‌కార్వీసులలో పనిచేసేవారు కూడా పనిచేయలేదు. నగరంలో వున్న 850 ట్రామ్‌లు కదల్లేదు. నగరంలో వున్న 750 బస్సులలో అత్యధికభాగం ఆగిపోయినాయి. కొద్ది బస్సులు మాత్రం హోమ్‌గార్డుల సహాయంతో నడుస్తున్నాయి. పెట్రోలు మీద రవాణా సర్వీసులోని 20,000 మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.

నగరంలోని ప్రధాన రైల్వే వర్క్‌షాపుల్లో పనిచేస్తున్న దాదాపు 20 వేల మందిలో అత్యధిక భాగం పనుల్లోకి వెళ్లారు. సమ్మెలోపాల్గొన్న వద్దని రైల్వే మజూదూర్ యూనియన్ ప్రకటన చేసింది.

బ్యాంకులలో పనిచేసే దాదాపు 12వేలమంది గుమస్తాలు వేటిసమ్మెలో పాల్గొన్నారు. నగరంలో వున్న 120 బ్యాంకు బ్రాంచీలలో పని చేస్తున్న గుమస్తాలు ఉదయం 10 గంటలకు పనిలోకి వెళ్ళారు. కాని వెంటనే బొంబాయి ప్రభుత్వకార్మిక వ్యతిరేక విధానాన్ని నిరసించే నినాదాలతో బ్యాంకుల వద్దకు వచ్చి వేశారు. ఆఫీసర్లులోపలికి వెళ్ళకుండా బ్యాంకు ఆఫీసులముందువారు పికెటింగ్ కూడా చేశారు.

నగరంలోని భీమాకంపెనీల్లో పనిచేస్తున్న వేలాది గుమాస్తాలు కూడా వామపక్ష ట్రేడ్ యూనియన్‌ల కార్యాచరణ సమితి పిలుపు నందుకొని సమ్మెలో పాల్గొన్నారు. వారిలో అనేక మంది తమ ఆఫీసర్లకు కాఫీలను తగిలించుకొని తిరిగారు.

బల్లార్డ్ ఎస్టేట్‌లో వున్న పెద్ద పెద్ద వాణిజ్యసంస్థలు మాత్రం తక్కువమందితో పనిచేశాయి.

మిల్లు యజమానుల సంఘంనారు ఒక మిల్లు పూర్తిగా పనిచేస్తున్నదనీ, మరొక మూడు మిల్లులు తక్కువ మంది కార్మికులతో పనిచేస్తున్నవనీ తెలియజేశారు. కాని ఇతరకార్మికులు అమిల్లులపట్టుదలవల్ల నినాదాలతో ఆపనిగా ప్రదర్శనలు చేయడంతో ఆ మిల్లులోపనిచేస్తున్న కార్మికులుకూడా మధ్యాహ్నానికి పూర్తిగా బయటకువచ్చి సమ్మెలో పాల్గొన్నారు. తత్ఫలితంగా ఆ మిల్లులను కూడా యజమానులు మూసివేయవలసి వచ్చింది.

మధ్యాహ్నం అయ్యేటప్పటికి చిన్న, పెద్ద ఉక్కుకార్ఖానాలు నగరంలో వందలాది బయటకువచ్చాయి. నూటపది రోజులుగా సమ్మె చేస్తున్న ఆటోమొబైల్ కార్మికుల సమ్మెకు సానుభూతిని తెలుపుతూ, రాష్ట్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసించుతూ నినాదాలతో కార్మికులు పతాకాలను చేబట్టి పూర్ ఊరేగింపులతో పాల్గొన్నారు.

రేవు కార్మికులతో కూడిన ఒక పెద్ద ఊరేగింపు స్టోరాఫాంటిన్ మైదానానికి వెళ్లింది. పాటలతో, నృత్యాలతో ఆ ఊరేగింపు అత్యంత మనోహరంగా నడిచింది.

ఎర్రదుస్తుల యూనిఫారంతో ఎర్రటి తలపాగాలతో రైల్వేపోర్టర్లు మరొక ఊరేగింపు జరిపారు.

బొంబాయి ప్రభుత్వసచివాలయం రక్షణకోసం ఉక్కుటోపీలను ధరించిన రెండువేలమంది పోలీసులను నియమించారు.

ఈ సమ్మె నిర్వహణలో కమ్యూనిస్టు; ప్రజాసోషలిస్టు; సోషలిస్టు పార్టీలు పాల్గొన్నాయి. ఆ పార్టీల ఆధ్వర్యాన్నగల వామపక్ష ట్రేడ్ యూనియన్‌ల కార్యాచరణ సమితి పిలుపు ననుసరించి ఈ బ్రహ్మాండమైన సమ్మె జరిగింది.

తిరువనంతపురం, జూలై 22

ఎంతదూరం ప్రయాణం చేసినా గాని పడవప్రయాణపు రేట్లు ఒక అణాకన్నా మించరాదని అలెప్పీ విద్యార్థులు సాగిస్తున్న ఆందోళన "సరైనది కాదని" కేరళప్రభుత్వం నియమించిన విచారణ కమిటీ తీర్పు నిచ్చింది.

విదేశాంగ వ్యవహారాలపై పార్లమెంటు చర్చ
ప్రధాని నెహ్రూకు శ్రీ భూపేష్‌గుప్త లేఖ

న్యూఢిల్లీ, జూలై 23

ఆగస్టు 11 వ తేదీనుండి ప్రారంభం కానున్న రాజ్యసభ సమావేశంలో విదేశాంగ వ్యవహారాలపై చర్చను ఏర్పాటుచేయవల్సిందిగా కమ్యూనిస్టు పక్షం ప్రభుత్వాన్ని కోరింది.

పశ్చిమ ఆసియాలోని పరిస్థితిని గురించి చర్చించడానికి వెంటనే పార్లమెంటును సమావేశపరచ వలసిందిగా రాజ్యసభలోని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త ఇంతకుముందే రాష్ట్రపతికీ, ప్రధాన మంత్రికీ లేఖలు వ్రాశారు.

అయితే పార్లమెంటును వెంటనే సమావేశం పరచడం "వాంఛనీయం" కాదని ప్రధానమంత్రి అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే అత్యవసర పరిస్థితులు ఏర్పడిన పక్షంలో పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రపతికి తాను సలహా యిచ్చినట్లు శ్రీ నెహ్రూ హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

ప్రధానమంత్రికి శ్రీ భూపేష్ గుప్త సమర్పించిన వ్రాస్తూ మన పార్లమెంటు ద్వారా మన ప్రజల అభిప్రాయాలను ఎలిగెత్తి చాటడం వలన వేటి విషమపరిస్థితుల్లో శాంతి కోసం పనిచేసే వారికి ఎంతో బలం చేకూరుతుందని వివరించారు. అంతేకాదు, పశ్చిమ ఆసియాలో ఆంగ్లో-అమెరికన్ సైనికశక్తిని అంత మొందించడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు పార్లమెంటు చర్చ తోడ్పడగలదని కూడా ఆయన తన లేఖలో వ్రాసినట్లు తెలిపారు.

బర్మాలో విప్లవకారుల పోరాటం విరమణ
యూనూప్రభుత్వానికి ఆయుధాలవప్పగింత

రంగూన్, జూలై 24

ప్రధాని యూనూ నిజాయితీపట్ల తమకు విశ్వాసం ఉన్నదనీ, ఆయన యిచ్చిన హామీని నమ్మి సాయుధ పోరాటాన్ని విరమిస్తూ తామాయుధాలు యిచ్చివేస్తున్నామనీ 'మాన్' జాతీయరక్షణసంస్థ నాయకుడు మాన్ అంగ్‌టన్ నేడు ప్రకటించాడు.

దాదాపు పదినంవత్సరాలనుండి జరుగుతున్న ఈ సాయుధ విప్లవ పోరాటాన్ని విరమించి వారి ఆయుధాలను ప్రభుత్వానికి యిచ్చివేస్తూ మాన్ అంగ్‌టన్ సైతం అన్నాడు.

49 మంది స్త్రీలతోసహా 1111 మందివిప్లవకారులుస్వాధీనం చేస్తున్న ఈ ఆయుధాలను స్వీకరించడానికి బర్మా సాయిధా సైన్యాధిపతి ప్రత్యేక ప్రతినిధిగా హోదరయ్యాడు. తుపాకులను, మందుగుండును సైన్యాధికారులు స్వీకరిస్తుండగా బర్మా విమానశాఖకు చెందిన విమానాలు సైన్యానికి ఎగురుతూ విప్లవకారులకు శుభాకాంక్షలు, స్వాగతం తెలిపే కరపత్రాలను వెదజల్లాయి.

దిగువ బర్మాలోని కొన్ని సరిహద్దు డివిజన్‌కు చెందిన ఈ విప్లవకారులను ఉద్బోధిస్తూ సైన్యాధిపతి "రాజ్యాంగ చట్టంలో బర్మా ప్రజలకు యిచ్చిన అన్ని మౌలికహక్కులూ, రక్షణలు మీకూకూడా ఉంటాయి" అన్నాడు. రాజకీయాలలో పాల్గొనటానికి మీ అందరికీ పూర్తిస్వేచ్ఛ ఉందనీమీరు రాజకీయ సిద్ధాంతాలనుబట్టి మీరు పనిచేసుకోవచ్చుననీ అన్నాడు.

మాన్ జాతీయరక్షణ సంస్థ నాయకుడు మాన్ అంగ్‌టన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిధిలోకి అడుగు పెట్టాలని తాము నిశ్చయించుకున్నామన్నాడు. విప్లవకారులకు పూర్తి ప్రజాస్వామ్యహక్కులిస్తామన్న ప్రధాని యూనూ హామీని విశ్వసించి తాము ఆయుధాలను స్వాధీనం చేస్తున్నామన్నాడు. మాన్ జాతికి యిచ్చిన హామీనికూడా తాము విశ్వసిస్తున్నామని అన్నాడు. బ్రిటిష్‌వారినుండి ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వామ్యం బర్మాలో అధికారం స్వీకరించినప్పుడు తమ స్వయం నిర్ణయాధికారాన్ని ఆ ప్రభుత్వం నిరాకరించిందనీ, అంతకుముందు జనరల్ ఆంగ్ సాన్ యిచ్చిన హామీని ఆ విధంగా భగ్నం చేసిందనీ, అందుకే తాము సాయుధ పోరాటం ప్రారంభించామనీ అన్నాడు. ఇప్పటినుండి తమ పోరాటం మానివేస్తున్నామని అన్నాడు.

వేరు సెనగపై అమ్మకిపు పన్ను

హైదరాబాద్, జూలై 24

ప్రభుత్వ అమ్మకపు పన్ను చట్ట ప్రకారం రాష్ట్రంలో వేరుసెనగను తొలిత కొన్నప్పుడు, వేరుసెనగనూనెను తొలిత అమ్మినప్పుడు మాత్రమే అమ్మకిపు పన్ను వసూలు చేస్తారని ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

వేరుసెనగపప్పుకు కొనుగోలు పన్ను చెల్లించినట్లు రుజువైనవారికి ఆట్టి పప్పుతో ఆడిన నూనెకు రిబేటు ఇస్తారు. (వి. వి)

సోవియట్‌కు అమెరికా జవాబు
ముసాయిదా తయారు

వాషింగ్టన్, జూలై 24

పశ్చిమాసియా ఘటనలను గురించి చర్చించేందుకు శిఖరాగ్ర స్థాయిలో భద్రతా సమితి సమావేశం సోమవారం జరగాలని సోవియట్ పంపిన సూచనకు అమెరికా ప్రభుత్వం తన జవాబు ముసాయిదాను తయారు చేసింది. ఈ ముసాయిదాను బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలకు కూడా అందజేస్తారని అమెరికా అధ్యక్ష కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

సభ్యులతో ఒక కమిటీని నియమించారు.

వారు పర్యటన జరిపి తమ నివేదికను పార్టీకి సమర్పిస్తారు.

రేపు సోమవారంనాడు లండన్‌లో ప్రారంభం కానున్న బాగ్దాద్ కూటమి మంత్రివుండలి సమావేశానికి ప్రధాని మాక్మిలన్ అధ్యక్షత వహిస్తారు.

సమ్మె ప్రారంభించడానికి ప్రభుత్వ పనివారల నిర్ణయం
హనుమంతరావు కమిటీ సిఫారసులను అమలుజేయనందుకు నిరసనగా
['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాదు, జూలై 24

హనుమంతరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించనందుకు, అమలు జరపనందుకు నిరసనగా ప్రభుత్వ శాఖలలోని పనివారు లోగడ నిర్ణయం ప్రకారం ఆగస్టు 27 వ తేదీనుండి సమ్మె ప్రారంభించడానికి నిర్ణయించారు.

గతరెండుమూడుజిల్లాలుగా యిక్కడ ప్రభుత్వ పనివారలసంఘాల పోరాట కమిటీసమావేశమై విజయవాడ సదస్సు నిర్ణయాన్ని ధ్రువపరుస్తూ తీర్మానించింది. పోరాట కమిటీలో ఆంధ్ర ప్రజిక్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు, హింద్ మజ్దూర్ సంఘానికి చెందిన సంస్థల ప్రతినిధులు కూడా ఉన్నారు. తీర్మానంలో ముఖ్య విధంగా తెలియజేశారు:

"హనుమంతరావు కమిటీ సిఫారసులు చేసిన కనీస వేతనాన్ని, పనివారల తరగతి విభజనను, జీవిత వ్యయసూచీ సంఖ్య ప్రకారం కరవుభత్యాన్ని చెంపుదలను ప్రభుత్వం నిరాకరించింది

ఆసుపత్రులలో కరువుభత్యం పెంపుదల గురించి తానుచేసిన ఉత్తర్వునే అమలుజేయకుండా అనేకమంది కార్మికులకు అన్యాయం చేసింది. ఇప్పుడు హనుమంతరావు కమిటీ సిఫారసులను అమలుజేసే పేరుతో ఈ రూ 6/- కరువుభత్యాన్ని యిస్తామని అంటున్నది. పోనీ పాత బకాయిలు ఇవ్వడానికి అంగీకరించిందా అంటే అదీలేదు.

మార్కెట్ కమిటీలనుబట్టి వేతనం యిచ్చేవారికి, రోజుకూలీ పనివారికి, ఈ స్వల్ప జీతాల పెంపుదలకూడా వర్తించదని చెప్పి ప్రభుత్వశాఖలలోని పనివారికి, యితర అనుబంధ సంస్థలలో పనివారికి అనేకమందికి పీటీఫలితం దక్కనివ్వడంలేదు.

ప్రభుత్వ విధానానికి పోరాట కమిటీ తీవ్ర నిరసన తెలియజేస్తూ ఇప్పటికైనా హనుమంతిరావు కమిటీ సిఫారసులను విచక్షణ లేకుండా పనివారందరికీ 1956 నవంబరునుండి పూర్తిగా అమలుజరపాలని కోరుతున్నది."

పాఠ్యగ్రంథాలు

హైదరాబాద్, జూలై 24

ఇంగ్లీషు తెలుగు పాఠ్యగ్రంథాలు రెండు ఇప్పుడు విద్యార్థులకు లభ్యమవుతాయని సమాచారశాఖవారు ఒక ప్రకటన చేశారు.

ఈ గ్రంథాలను గవర్నమెంట్ ప్రింటింగ్, పబ్లికేషన్స బ్యూరో మేనేజరు, మింట్ కాంపౌండు, హైదరాబాదు హైదరాబాదు అనే చిరునామాకు వ్రాసి తెప్పించుకోవాలి.

పుస్తకాల వివరాలు:

టామ్ బ్రౌన్స్‌స్కూల్ డేస్: ఒక రూపాయి (ఇది హెచ్. ఎస్ సి సాండిస్టైల్)

1959 తెలుగు టెక్స్‌టు 75 నయా పైసలు.

హెడ్మాస్టర్లకు, విద్యార్థి సహకార సంఘాలకు, హాయర్ ఎలిమెంటరీ స్కూల్స్ మేనేజర్లకు, పాఠశాలల ప్రతినిధులకు ఈ పుస్తకాలను సరఫరా చేస్తారు (వి వి)

పార్లమెంటు సభ్యుడు పండిత కుంజరు వార్తా పత్రికా ప్రచురణ కర్తల ప్రథమ అఖిలభారత మహాసభను జూలై 30 వ తేదీన ఢిల్లీలో జరుపుతారు.

శిఖరాగ్ర సమావేశం
డిగోల్ వైఖరి

పారిస్, జూలై 24

"వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ప్రశాంతవాతావరణంలో జరిగినట్లయితే శిఖరాగ్ర సమావేశంలో—అది న్యూయార్క్‌లో జరగనివ్వండి, మరెక్కడయినా గానివ్వండి డిగోల్ పాల్గొనగలరని ఫ్రెంచియంత్రులు చెబుతున్నారని దానిని బట్టి తెలుస్తూంది. పారిస్‌లో ఈవేళ రాత్రి మంత్రిమర్గ సమావేశం ఒక గంటసేపు జరిగింది. ఈ సమావేశానంతరం మంత్రులు విలేఖరులతో మాట్లాడుతూ పై విషయాలు తెలిపారు.

డిగోల్ వైఖరిని గురించిన వదంతుల ఖండన

వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబారి అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్‌ని కలుసుకొని, శిఖరాగ్ర సమావేశం విషయమై డిగోల్ వైఖరిని తెలియజేశారు. శిఖరాగ్రస్థాయిలో న్యూయార్క్‌లో జరిగే భద్రతా సమితి సమావేశంలో డిగోల్ పాల్గొనబోరని ఆయన తెలిపినట్లు వాషింగ్టన్ నుండి ఒక వార్త వెలువడింది.

"ఇది అసత్యం. అలాంటి భద్రతా సమితి సమావేశంలో డిగోల్ పాల్గొనరని రాయబారి చెప్పలేదు" అని వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబార కార్యాలయంవారు ఈ వార్తను ఖండిస్తూ ఒక ప్రకటన చేశారు.

మైకా కార్మిక సంఘం ఎన్నికలు

నూజూరు, జూలై 23

ఆంధ్రప్రదేశ్ మైకా కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఈ నెల 20 వ తేదీ నెల్లూరులో సమావేశమైంది.

సంఘం అధ్యక్షులుగా శ్రీ పి. వి. రెడ్డిగారిని, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. రామకోటయ్యగారిని, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. సి సుబ్బయ్యగారిని, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ ఎం. లీలామోహన్, శ్రీ జక్కాల ఆదిశేషయ్యగార్లను, కోశాధికారిగా శ్రీ డి. సి. సిద్ధేశ్వర్లు గారిని ఎన్నుకొన్నారు.

ఖనిజేతు సీతారాం గని మేనేజిమెంటువారికి, కాగ్నిజెంసు సంఘ ప్రతినిధులకుమధ్య మే నెల 30 వ తేదీ జరిగిన ఒప్పందం ప్రకారం 7 గుమ కార్మికులను యింతవరకు పనిలో పెట్టుకోవడం దుష్ట మేనేజిమెంటువారి చర్యలను నిరసిస్తూ ఆ 7 గురు కార్మికులను వెంటనే పనిలో పెట్టుకొని నిలిపిన రోజులకు జీతం కట్టి యివ్వాలని నెల్లూరుజిల్లాలో వున్న గని కార్మికులు మేనేజిమెంటువారికి ప్రభుత్వానికి తెలియజేయాలని కార్యవర్గంవారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఐరాస పరిశీలకులతో లెబనాన్ సహాయ నిరాకరణ

బీరుట్, జూలై 24

లెబనాన్ ప్రభుత్వం ఐరాస పరిశీలనా సంఘంతో సహాయ నిరాకరణ చేయ నిర్ణయించుకుందని నేడు బీరుట్ పత్రికలు ప్రకటించాయి.

లెబనాన్‌నుండి అమెరికా సేనలు వైదొలగే పక్షంలో 15 వేలనుండి 19 వేలమంది దాకా పోలీసుదళాన్ని పంపమని ఐరాసను కోరవల్సిందిగా ప్రస్తుతం న్యూయార్క్‌లోవున్న విదేశాంగ మంత్రి చార్లెస్ మాలిక్‌కు లెబనాన్ ప్రభుత్వం నేటి రాత్రి కూచించింది.

మొన్న మంగళవారం నాడు భద్రతాసమితిలోజపాన్‌తీర్మానాన్ని రష్యావీటో చేసిన తరువాత, హామర్షోల్డు ఒక ప్రకటనచేస్తూ, లెబనాన్‌లోని ఐరాస పరిశీలక బృందాన్ని విస్తృత పర్చేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పినవిషయం పాఠకులకు విదితమే.

లెబనాన్ ప్రభుత్వం ఐరాస పరిశీలనా సంఘంతో తెగతెంపులు చేసుకున్నదని నేడు బీరుట్ పత్రికలు ప్రకటించినట్లు రాయిటర్ భోగట్టా. లెబనాన్ సరిహద్దు ప్రాంతంలో మూడింట రెండువంతుల భాగాన్ని పరిశీలనా సంఘంవారు పర్యవేక్షించలేక పోవడమే ఈ సంబంధాల తెగతెంపులకు కారణమని హామర్షోల్డ్ తన వ్యాఖ్యలలో చెప్పినట్లు తెలిసింది. ఈ వ్యాఖ్యలకు ఉత్తర్వులిచ్చారు.

బీరుట్‌లో కాపలాకాస్తున్న అనేకమంది పోలీసులు తమ పక్షాన చేరినట్లు విప్లవకారులు ప్రకటించారు

బాగ్దాద్ కూటమికి ఇరాక్ స్వస్తి
భారత ప్రభుత్వానికి వర్తమానం

న్యూఢిల్లీ, జూలై 24

బాగ్దాద్ ఒడంబడిక నుండి ఉపసంహరించుకోవాలనే ఉద్దేశ్యం తనకుకలదని నూతన ఇరాక్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసింది.

తాము బాండుంగ్ మహాసభ సూత్రాలకు కట్టుబడి వుంటామని కూడా నూతన ఇరాక్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసింది.

శాంతిశక్తుల బలసంపద

రష్యా ప్రధాని కృశ్చేవ్ వివరణ

మాస్కో, జూలై 24

"శాంతి శక్తులు ఈనాడు బాగా పెంపొందాయి. దురాక్రమణదారులను అరికట్టి, యుద్ధాన్ని నివారించగల బలసంపద నేడు వాటికున్నది"అని సోవియట్ ప్రధాని నికీటా కృశ్చేవ్ మాస్కోలో ఒక విందులో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రధాని డాక్టర్ రాల్ నాయకత్వాన మాస్కో వచ్చిన ఆస్ట్రియా ప్రభుత్వ ప్రతినిధిబృందం గౌరవార్థం క్రెమ్లిన్‌లో ఈ విందు జరిగింది.

కృశ్చేవ్ తనప్రసంగంలో ఇంకా ఇలా అన్నారని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది.

"అయితే, శాంతిశక్తులతోపాటు యుద్ధంకోసం ఉబలాటపడుతూన్న ఉన్మాదులుకూడా ఇంకా ఉన్నారు. మీరు యుద్ధాన్ని గురించి కలలుగనడం మాత్రమేకాక, అందుకు సన్నాహాలు కూడా సాగిస్తున్నారు. దురదృష్టవశాత్తు కొన్ని దేశాల్లో ఇలాంటి దురాశాపరులు ఇంకా అధికారంలో ఉన్నారు. అందుచేత, దురాక్రమణదారులను అరికట్టి యుద్ధాన్ని నివారించడం అనేది ఏమంత సులభ సాధ్యమైన కర్తవ్యం కాదు".

శాంతిని కాపాడి, అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడంలో తటస్థ దేశాలు నిర్వర్తించవలసిన కర్తవ్యం చాలా వుంది అని కృశ్చేవ్ అన్నారు. ఈ విషయంలో ఆస్ట్రియా చేసినట్ల ఉపకారం గురించి నొక్కి చెప్పాడు.

ఉత్తర ప్రదేశ్‌లో ఆహార క్లిష్టపరిస్థితి
స్వయంగా పరిశీలనకు కాంగ్రెస్ పార్టీచే కమిటీ నియామకం

లక్నో, జూలై 24

ఉత్తర ప్రదేశ్ ఆహార పరిస్థితిని గురించి స్వయంగా పరిశీలించి కాబానికి ఆ రాష్ట్ర శాసనసభా కాంగ్రెసు పార్టీ వారు 20 మంది

విళంబినామ సంవత్సర
చాంద్రమాన
అధిక శ్రావణమాసం
శుద్ధ దశమి రా॥ 1-37
అనూరాధ సా॥ 5-6

విశాలాంధ్ర

శనివారం 26-7-58
శకమాన శ్రావణం 4-1880

కపటి నాటకం

పశ్చిమాసియాలోపర్వడిన ప్రమాదకర పరిస్థితిని పరిష్కరించేందుకు జెనీవా లో శిఖరాగ్ర సమావేశం జరగాలని, భారత ప్రధాని నెహ్రూ, విశ్వ రాజ్య సమితి కార్యదర్శి హామర్షెల్డు కూడా అందులో పాల్గొనాలని, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదన ప్రపంచ శాంతి ప్రియులందరి ఆమోదాన్ని పొందింది:

ఆంగ్లో-అమెరికన్ కూటమికి గన్నిహితులుగా ఉండే కెనడాప్రధాని, ఫ్రెంచి ప్రధాని ఆప్రతిపాదనను ఆమోదించారు.

ప్రపంచ ప్రజలందరి మన్ననల నందుకున్న కృశ్చేవ్ శాంతి ప్రతిపాదనలను నూటిగా కాదనలేక బ్రిటిష్-అమెరికన్ ప్రభుత్వాలు, సోవియట్ ప్రభుత్వానికి ఎదురు ప్రతిపాదనలు చేశాయి. భద్రతా సమితి ప్రత్యేక సమావేశాన్ని శిఖరాగ్ర స్థాయిలో జరిపితే చాలు అని, ఆవసరమనుకుంటే, భద్రతా సమితిలో సభ్యత్వం లేని ఇతర దేశాల ప్రతినిధులను కూడా ఆ సమావేశానికి పిలవవచ్చునని, ఈసమావేశంన్యూయార్క్‌లో జరగాలని ఐసెన్‌హోవర్, మాక్మిలన్‌లు సూచించారు.

ప్రపంచ శాంతి స్థాపనకు ఏ మాత్రం అవకాశం ఉన్నా, దానిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలనేదే సోవియట్ లక్ష్యం. కనుకనే ఆంగ్లో-అమెరికన్ ప్రతిపాదనకు సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వెంటనే తన ఆమోదాన్ని తెలిపారు. భద్రతా సమితి ప్రత్యేక సమావేశానికి ప్రధాని నెహ్రూను, ఆరబ్ రాజ్యాధిపతులను న్యూయార్క్ చర్చలకు ఆహ్వానించటం ఆంగ్లో అమెరికన్ రాజ్యాల కిష్టంలేదని స్పష్టం. అయితే ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పే దమ్ములు లేక, డొంకతిరుగుడు మార్గం అవలంబిస్తున్నారు.

చర్చల తేదీ విషయంలో కూడా కాలయాపన ఎత్తుగడల నవలంబిస్తున్నారు. ప్రత్యేక సమావేశానికి వీర్వాట్లు చేయటానికి కనీసం రెండువారాల గడువు కావాలట! ఆగస్టు రెండవవారంలో మాత్రమే ప్రత్యేక సమావేశం సాధ్యం కావచ్చునని ఆంగ్లో అమెరికన్ అధికారవర్గాలు అంటున్నారు.

ఈలోగా పశ్చిమాసియాలో తన సైనికబలాన్ని బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు పెంచుకుంటున్నాయి. పశ్చిమాసియాలోని కువాయత్ రివబ్లిక్‌లోకి బ్రిటిషు సైన్యాలు పెద్దఎత్తున ప్రవేశించినట్లు నేటి వార్తలు తెలుపుతున్నాయి. కువాయత్ ఎక్కడ? అరబ్ రిపబ్లిక్‌లో చేర వచ్చునని ఇటీవల కొన్ని వార్తలువచ్చాయి. కువాయత్ రాజు, నాజర్‌తో కైరోలో చర్చలు జరుపుతున్న సమయంలో, దొంగచాటుగా, బ్రిటిష్ సేనలు ఆరిపబ్లిక్‌లో ప్రవేశించాయి; బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఈ సరికొత్త దురాక్రమణను తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఇంతేకాదు, లెబనాన్‌లోని విదేశ సైన్యాలను ఉపసంహరించాలని, లెబనాన్ సమస్యను ఐరాస భద్రతా సమితిలో సభ్యత్వం లేని ఇతర దేశాల ప్రతినిధులను కూడా ఆ సమావేశానికి పిలవవచ్చునని, ఈసమావేశంన్యూయార్క్‌లో జరగాలని ఐసెన్‌హోవర్, మాక్మిలన్‌లు సూచించారు.

ప్రపంచ శాంతి స్థాపనకు ఏ మాత్రం అవకాశం ఉన్నా, దానిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలనేదే సోవియట్ లక్ష్యం. కనుకనే ఆంగ్లో-అమెరికన్ ప్రతిపాదనకు సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వెంటనే తన ఆమోదాన్ని తెలిపారు. భద్రతా సమితి ప్రత్యేక సమావేశానికి ప్రధాని నెహ్రూను, ఆరబ్ రాజ్యాధిపతులను ఆహ్వానించాలని మాత్రం మనవి విధించారు. ఈ సమావేశం సాధ్యమైనంత త్వరలో, జూలై 28 సోమవారం నాడే జరగాలనికూడా సూచించారు. ప్రపంచం పైన యుద్ధమేఘాలు త్వరత్వరగా కమ్ముకుంటున్న నేటి పరిస్థితిలో, పట్టుదలలు, వాద్వాదాలు ముఖ్యం కావని, కార్యసాధన అవసరమనిపశ్చిమ రాజ్యాలకు హెచ్చరించారు.

శాంతిప్రియత్వాన్ని, ఆశక్తతను, సద్భుద్ధిని ధోరణిని బలహీనతగాను భావించటం మూర్ఖత్వానికి చిహ్నం. ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల పట్టి మూర్ఖత్వం నేడు ఆవహించింది. ఏదో సాకుతో భద్రతా సమితి ప్రత్యేక సమావేశాన్ని వీలైనంతకాలం వాయిదా వేసి, సమావేశ లక్ష్యాలను నీరుగార్చటమే నేటి వారి లక్ష్యంగా ఉన్నట్లుంది.

తమ ఎదుట ప్రతిపాదనలకు కృశ్చేవ్ వెంటనే ఆమోదించి సందుకు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ సంతృప్తి వెల్లడించారు. అయితే అదే ప్రసంగంలో, భద్రతా సమితి సమావేశానికి ఇతరులను ఆహ్వానించే బాధ్యత భద్రతా సమితి మాత్రమేనని ఒక హుంకరింపు పెట్టారు.

రేడియో

ఆదివారం జూలై 27

విజయవాడ

ఉదయం : 7-15 భక్తి రంజని; 7-45 ప్రాంతీయ వార్తలు; 8-00 సుప్రభాతము; మధ్యాహ్నం : 1-0 ఎ ఐ ఆర్ వాద్యబృందం; 1-30 శాస్త్రీయ సంగీతము : మహారాజపురం విశ్వనాథయ్యర్; 2-20 ఆట విడుపు; సాయంత్రం 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు - యువత గానము (రండవ భాగం); 7-20 ఉపయ తుకలాపరి; 7-40 సుగమ సంగీత్; 8-0 సి. హెచ్. సీతాదేవి; 8-40 శాస్త్రీయ సంగీతము; 9-30 రసమయి - కవిత్వమునకు ఛందస్సు అవసరమా? చర్చ; 9-45 వాద్యస్వరం; 10-0 సి. హెచ్. సీతాదేవి; 10-30 సమాప్తి.

హైదరాబాద్

ఉదయం : 7-15 భక్తిరంజని ! 7-45 ప్రాంతీయ సుగమ సంగీత్; 8-30 సుప్రభాతము (మద్రాస్ నుండి రిలే); 10-20 ఎ. మీనాక్షీ దేవి: గీతావళి; 10-30 'సంగీత రూపరచన'; 11-0 శుంచాల జగన్నాథరావు: వీణ; మధ్యాహ్నం : 12-30 చిత్ర జగత్; 1-45 వాద్యస్వరం; 2-20 ఆటవిడుపు (మద్రాస్ నుండి రిలే); సాయంత్రం : 6-15 గ్రామసీమ; 7-15 గ్రామసీమ యువత గానము; 7-30 మంచాల జగన్నాథరావు: వీణ - రాగ్‌మియాకీ మల్హార్, పీలు; 9-30 రసమయి - (విజయవాడ నుండి రిలే); 9-45 కె. రాజలక్ష్మి: గీతావళి; 10-30 సమాప్తి.

మద్రాసు - బి

ఉదయం : 8-30 సుప్రభాతము; మధ్యాహ్నము : 1-40 గీతాహారం; 2-0 వేణువు; 2-20 ఆట విడుపు - పిల్లలకు; సాయంత్రం: 5-30 వాణిజ్య వార్తలు; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-15 గ్రామస్థులకు; 7-30 సంధ్యాగానం; 7-45 కమలా కృష్ణమూర్తి; 8-30 ఢిల్లీ నుండి రిలే; 9-30 రసమయి - (విజయవాడ నుండి రిలే); 9-45 సీదారుంశం; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, జూలై 25

(సాయంత్రం 4॥ 1 వరకు)

బంగారం ధరలు

తులము గుండు	106 12 0
,, మూస	106 4 0
,, రవ్వలు	72 8 0
కొండి 100 తులములకు	180 0 0
1 తులము	1 14 0

ధాన్యం ధరలు

24 కొండలు (కొత్తది)	28 0 0
కందిపప్పు	26 8 0
12 కిందా	26 0 0
మినుములు	25 12 0
పెసలు	25 12 0
శనగలు	25 0 0

బియ్యం ధరలు

24 కొండలు (కొత్తది)	రు. 69 0 0
కంకిపప్పు	61 0 0
12 కొండలు	60 0 0
ఆత్కూరు	59 8 0
తెనాలి	59 0 0
రేపల్లె	58 8 0

ఇతర ధరలు

బెల్లము (40 రూ.)	51 0 0
ఖండసారి	48 0 0
వల్లకొలలు (మద్రాసు)	64 0 0
కచ్చకొలలు 250 రూ.	65 0 0
కొబ్బరి (వేలకాయ)	49 0 0
,, (పంచదార)	43 0 0
ధనియాలు (90కేసులు)	24 0 0
ఉలవలు	41 8 0
ఆముదాలు	48 0 0
కుంకుడుకాయ (ఉయ్యూరు)	104 8 0
కొబ్బరికొప్పెర డబ్బా	89 0 0
చింతపండు గుజరాతు	10/12 0 0
చెక్కలం ,,	4-0-0 6 4 0
పసుపు ,,	16-0-0 18 0 0
పసుపు	2 0 0
పంచదార ,,	4-8-0 6 8 0
బంగాళాదుంప ,,	38 0 0
బీడీకట్ట ఎల్లు 171 కి	
స్టాండర్డ్ వీడు	59 8 0
కోవాడ	70 8 0
మూకె మద్రాసు	18 0 0
,, కోకో 160 కొనులు	20 0 0
కొబ్బరికాయలు 1000	197 0 0
నుంచాలు 100	101 0 0
టీటో ఫార్వర్డ్	94 0 0
కర్పూరం కండోపట్టు	11 0 0
,, మూడోపట్టు	12 0 0

జనగామలో కర్ఫ్యూ

జనగామ, జూలై 23

కాననసభ్యుడు, శ్రీ జి. గోపాల రెడ్డి ఇలాప్రకటిస్తున్నారు.

ఈ నెల 7, 8 న మంథకర్షాలు జరిగి జనగామ తాలూకా మొత్తం మీద చాలావరకు ముఖ్యంగా తూర్పుప్రాంతములో చాలాచెప్పుల్లు, ఇండ్లు గండ్లు పడినవి. నుమారు తాలూకాలో 12 పెద్ద పెద్ద చెర్వులు, వందలసంఖ్యలో ఇండ్లు తెగినట్లు తెలియచున్నది. తాలూకాలో వరి పంటే ముఖ్యమైన పంట. ఎడతెరిపి లేని వర్షాలవల్ల పుష్కలంగా చాలావరకు పంట నీటిలో ఉన్నది. వేసినవి కూడ పనికి రాకుండా పోయాయి. రైతులకు ఏ విధంగా తెన్ను లేకుండా అయినది.

ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వము వెంటనే కదిలి కనీసం తెగిపోయిన చెరువులకు, ఇండ్లకు గండ్లు పూడ్పించుకపోతే ఈ సారి తాలూకాలో పచ్చిరుదువు వచ్చినట్లే. కాబట్టి ఏ మాత్రము ఆశ్రద్ధ చేయక ప్రభుత్వం వెంటనే వైపనులకు పూనుకోవాలి. ఇంతేకాక విపరీతంగా నష్టపడియున్న ఈ దశలో తక్కువ మొదలకు అప్పులు ఇచ్చి రైతులకు సహాయపడవలయునని ప్రభుత్వానికి మనవి.

చీలికల నుద్దేశించి చేసిన నిర్ణయం

హైదరాబాద్, జూలై 20

"కార్మికులలో చీలికలు తెచ్చి సమ్మెను విచ్ఛిన్నం చేయాలనే దృష్టితో చేసిన నిర్ణయమని" ముఖ్య మంత్రి సంజీవరెడ్డి మానుమంతరావు కమిటీ నివేదనై చేసిన వ్యాఖ్యనై ఆంధ్రప్రదేశ్ ప్లాంటేషన్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ ఏ. లక్ష్మీదాసు నేడు విమర్శించారు. వారింకా ఇలా అన్నారు :

"ప్లాంటేషన్ కార్మికులు, ఆయుపత్రి సిబ్బంది - వీరి విషయం వేతనాల కమిటీకి అప్పగించామని ముఖ్య మంత్రి అన్నారు అయితే వీరికి 6 రూపాయల కరువుభత్యం, 6 రూపాయల పిటీ అలవెన్స వెంటనే ఇవ్వడానికి ఆటంకమేమి? హైదేవ్, పి. డబ్ల్యు. శాఖల్లో పాంతీక సైపుణ్యంగలవారి విషయమై ఐక్యకమిటీ చేసిన సూచనలు ప్రభుత్వం ఖాతరు చేయలేదు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోకపోతే కార్మికులలో అసంతృప్తి హెచ్చుతుంటే తగ్గదు."

పాముల కాల్వకు ఆనకట్ట

శ్రీ స్వర్ణ వేమయ్య సూచన

హైదరాబాదు, జూలై 18

సుమారు 12 గ్రామాలకు ఉపయోగపడే పాములకాల్వ ఆనకట్ట విషయమై ప్రభుత్వం తనుశ్రద్ధ వహించి, పత్వర నిర్మాణానికి పూనుకోవాలని కాసనసభ్యులు శ్రీ స్వర్ణ వేమయ్య నేడు వీటిపాపదలకొన్ని మంత్రికి ఒక విజ్ఞప్తి ఇచ్చారు. ఇది కాక, ఆత్మకూరు తాలూకా చేజర్ల గ్రామంలో ప్రభుత్వం త్రవ్వించిన కాలువకొల్ల భూములకు నీరందడం లేదని, వేరే మార్గంగా కాలువ త్రవ్వించాలని కోరారు.

భూస్వామ్యవిధానాన్ని రద్దు చేయని భూసంస్కరణల బిల్లు

గుంటూరుజిల్లాకమ్యూనిస్టుకమిటీవ్యాఖ్య

గుంటూరు, జూలై 22

"ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించిన భూసంస్కరణల ముసాయిదా ఒక్క మాటలో చెప్పాలంటే, భూస్వామ్య విధానాన్ని రద్దుచేసేదీగాదు, భూమిలేని పేదలకు భూమి నిచ్చేదీగాదు" అని గుంటూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశం తనఅభిప్రాయాన్ని వెలిబుచ్చింది. ఈ సమావేశం ఈ నెల 16, 17, 18, 19 తేదీలలో జరిగింది.

ప్రణాళిక ఆశయాలకు గాని, అందులో ప్రతిపాదించిన ప్రాథమిక సూత్రాలకుగాని ఇది భూక్తి విరుద్ధమైందని; పెద్దపెద్ద భూస్వాములయొడ పక్షపాత వైఖరితో తయారైన యీ బిల్లును నిరసిస్తూ ఆశక్తులకు ప్రభుత్వ లాంగుబాటును ఖండిస్తూ ఆందోళన చేయవలసిందిగా జిల్లాలోని శేషభక్తియుత, ప్రజాతంత్ర శక్తులకు విజ్ఞప్తి చేసింది.

తమ వర్గంవారు అధికారంలోకి రాలేకపోయారనే ఉద్రోషం కొద్దిపోని కుంటిసాకులు చూపెట్టి తెనాలి మునిసిపల్ కౌన్సిలును రద్దుచేసే దురాలోచనకు జిల్లా కమ్యూనిస్టు కమిటీ నిరసన తెలియచేసింది. కౌన్సిలుకు ఇచ్చిన సంజాయిషీ నోటీసులను ఉపసంహరించుకుని తెనాలిలో తమ ఓటు హక్కుద్వారా వ్యక్తం చేసిన ప్రజాభిప్రాయాన్ని గౌరవించగల విజ్ఞతను ఆంధ్ర ప్రభుత్వమూ ప్రదర్శించాలని కోరింది.

జిల్లాలో నేడున్న రాజకీయ ఆర్థిక పరిస్థితులు, ప్రజల ఆలోచనలను ఈ సమావేశం సమీక్షించి, ప్రజలనూ ప్రజాఉద్యమాలను ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యల పరిష్కారానికి విశాల ప్రాతిపదికమీద ఐక్య ప్రజాఉద్యమాల నిర్మాణానికి తీవ్రకృషి చేయాలనే నిర్ణయానికి వచ్చింది. మొత్తం పార్టీసంతనూ ఆ దైపు మరల్చి గట్టి కృషికి భూనుకోవలసిందిగా కార్యకర్తలను, పార్టీ బాధ్యులు పట్టుదలతో పని చేయాలని నిర్ణయించింది.

ప్రదేశ్ కమిటీ నిర్ణయం ప్రకారం తాలూకా, జిల్లా పార్టీ మహాసభలు జరిపేందుకు నిర్ణయాలు తీసుకొన్నారు. ముఖ్య కేంద్ర గ్రామాలలో గ్రామ పార్టీ మహాసభలు మూడు జరపాలని నిర్ణయించారు. తాలూకా మహాసభలకు మొత్తం 150 మందికి మించకుండా రూపు పార్టీసభ్యులు కొక ప్రతినిధిని ఎన్నుకోవాలని, జిల్లా మహాసభకు 40 మందికొక ప్రతినిధిని ఎన్నుకోవాలని తీర్మానించారు.

కే. శే. కేసుల రాఘవయ్య, గాజుల నారాయణ, వెలగా కోటేశ్వరరావు, కై. కాలయ్యగార్ల మరణానికి ఈ సమావేశంవారు గాఢ సంతాపం తెలిబుచ్చుతూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలియ చేస్తూ తీర్మానించారు.

లెబనాన్, జోర్డాన్‌లలో అమెరికా బ్రిటిషుల దురాక్రమణను ఖండిస్తూ జిల్లాలోని ప్రతిపట్టణాలోను, గ్రామ కేంద్రంలోను ఐక్య ప్రదర్శనలు జరిపేందుకు కృషి చేయాలని పార్టీశాఖలకు విజ్ఞప్తి చేశారు.

"అశోక చరిత్ర" కావ్యావిష్కరణ

అనంతపురం, జూలై 21

రాయలసీమ కళాపరిషత్తు యాజమాన్యాన ఈ నెల 19 వ తేదీన ఇక్కడ "శాంతి సామ్రాట్టు అశోక చక్రవర్తి" కావ్యావిష్కరణ మహోత్సవం జరిగింది. ఉన్నవానికి శ్రీ కుసుమంటి సీతారామయ్యగారు అధ్యక్షత వహించి.

కళాపరిషత్ అధ్యక్షులు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు స్వాగత వచనములు పలికారు. తాము మంచట "రాణా ప్రతాపసింగ్" కావ్యకర్తను, "శివ భారత" కావ్యకర్తను సన్మానం జరిపామని, ఇప్పుడు "శాంతి సామ్రాట్టు అశోక చరిత్ర" కావ్యకర్త శ్రీ కల్లూరి వెంకటసారాయణరావుగారికి సన్మానం చేస్తున్నామని చెప్పి కవిగారికి పట్టుశాలువలు కప్పారు.

శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు కావ్యావిష్కరణ చేస్తూ సుప్రసిద్ధ కావ్యాలు మూడు రాయలసీమనుంచే వచ్చినవని, శ్రీ వెంకట నారాయణ రావుగారు రచించిన ఈ కావ్యం వైచిత్యంతో కూడుకొని వున్నదని చెప్పారు. కవికి ప్రతిభ ఒక్కటే చాలదని ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం ఈ మూడూ వుంటేనే కవిత్వం రాణిస్తుందని అన్నారు. ఈ కావ్యం గుణాలు అశోకచరిత్రలో వున్న వన్నారు.

శ్రీ కల్లూరు సుబ్రహ్మణ్య దీక్షితులుగారు కావ్యాన్ని గురించి మాట్లాడారు. శ్రీ నందూరి రామకృష్ణమాచార్యులుగారు ఉపన్యాసకులను యథకరించారు. శ్రీ కళ్యాణ సూర్యనారాయణ కర్మగారి వందన సమర్పణతో ఉత్సవం ముగిసింది.

ఒంగోలుతాలూకాలో పాలపొడి ఫ్యాక్టరీ

మద్దిపాడు బ్లాక్ కమిటీ విజ్ఞప్తి

ఒంగోలు, జూలై 22

కేంద్రప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద ఆంధ్రలో స్థాపించనున్న రెండుపాల పొడి ఫ్యాక్టరీలలో ఒకదాన్ని ఒంగోలు తాలూకాలోని తొర్రగుడిపాడు, యర్రగుడిపాడు ప్రాంతములో స్థాపించాలని, ఈ విషయాన్ని జిల్లా ప్లానింగు కమిటీసమావేశంఎజండాలో చేర్పించాలని బి. డి. ఓ.ను కోరుతూ మద్దిపాడు బ్లాక్‌కమిటీ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశం హైందూరులో ఈనెల 18, 19, 20 తేదీలలో గ్రామసాయకుల శిక్షణ శిబిరం నడుపబడింది. వ్యవసాయ డిమానిస్ట్రేటరు, హాల్టుయిన స్పెక్టరు, పశువుల డాక్టరు పుపశ్యాసలిచ్చారు. చివిటిభూములనుండి మట్టిని త్రవ్వించి పరీక్షకొరకు తీసుకొని వెళ్ళారు. పశువుల డాక్టరు 25 పశువులను పరీక్షచేసి వైద్యం చేశారు. గ్రామ నాయకులకు అటల పాటీలు జరిపి బహుమతులు పంచిపెట్టారు. 19 వ తేదీరాత్రి జరిగినబహిరంగసభలో డివ్యూటీ పంచాయితీ ఆఫీసరు పంచాయితీ అధికారులను గురించి, ప్రయోజనాలను గురించి ఉపన్యసించారు.

హైందూర యువజనసాంస్కృతిమండలి వారు "ఆత్మార్పణ" నాటిక, పల్నాటి యుద్ధం బుర్రకథ "మొద్దబ్బాయి" హాస్యము ప్రదర్శించారు. 20వ తేదీ సాయంత్రం డైలక్ డాన్సులు

నెల్లూరుజిల్లా భారత స్కౌట్స్,గైడ్స్‌సంఘం

వెంకటగిరి, జూలై 21

నెల్లూరుజిల్లా భారత స్కౌట్సు అండ్ గైడ్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశం వెంకటగిరి రాజా హైస్కూలులో శ్రీ ఒ. విశ్వసాధారావు పంతులుగారి అధ్యక్షతను జరిగింది.

ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు : శ్రీ ఒ. విశ్వనాథరావు; ఉపాధ్యక్షులు : హుమూరి డి ఇ ఓలీ, సోదరి అనస్టేషీటు, శ్రీ కే బాల లక్ష్మీనరసింహారెడ్డి, (ఎం. పి), శ్రీ ఆర్ వీ. అక్కిసారి, శ్రీ ఎం ఎస్. రాఘవన్; కార్యదర్శులు: శ్రీ కే. యస్ సుందర రాజారావు, హుమూరి కే. విమల; సహాయ కార్యదర్శి : శ్రీ కే. యస్. రంగస్వామి; మరో 18 మంది సభ్యులు.

రాష్ట్రకౌన్సిలుకు తల్లా ప్రతినిధులుగా ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు.

హుమూరి సై. జే. సాలమన్, శ్రీ [illegible]

కమ్యూనిస్టుగాలి సెమినారుల్లోనూ పడదనే వదంతి

కొల్లాపురం, జూలై 17

కొల్లాపురం జాతీయ విజ్ఞాన కేంద్రం సలహా సంఘాన్ని పూర్తిగా కాంగ్రెస్ వారితోనింపి వేసి, గత ఎన్నికల్లో 30% ఓట్లను సంపాదించిన కమ్యూనిస్టుపార్టీనుండి ఒక్కప్రతినిధినికూడ తీసుకోలేదు. ప్రభుత్వ పోషక విధానాన్ని విమర్శిస్తూ మహబూబు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె. గోపాలరావు వేడిగా ప్రకటన చేశారు. వారిప్రకటనలో ఇలా వివరించారు :

ఈసలహాసంఘంలో కొంతమంది వయసుగా మూడుసమావేశాలకుహాజరు కాలేదు. వీని నిబంధనల ప్రకారం వారిసభ్యత్వం రద్దుచేయలేదు. ప్రజా సమస్యలపట్ల శ్రద్ధలేనివారైనా సరే తమ పార్టివారై తేనే చాలనే అభిప్రాయం ప్రభుత్వంలో వేళ్లూనుకొని ఉంది. ఇది తొలగనంత వరకు ప్రజాశిక్ష జయప్రదంకాదు. ఈ కేంద్రం మొదటిదశ అభ్యుదయ కేంద్రంగా మార్చారు. ఈ సందర్భంలోనైనా కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్య మిస్తారో లేదో చూడ వలసివుంది.

గతమాసంలో ఈజిల్లాలో విజ్ఞాన కేంద్రాల తరఫున జిల్లా సెమినార్ జరిగింది. కడపకు ఈ చర్చల్లో సైతం కమ్యూనిస్టుపార్టీప్రతినిధులు పోవడానికి అధికారులు అవకాశం యివ్వ లేదు. జిల్లాపార్టీ కార్యదర్శికి పంపిన ఆహ్వానం సమీపాన అయిపోయినతరు వాత అందింది, నోటితోబదులు చేస్తో వద్దన్నట్లు, ప్రజాశిక్ష జయప్రదకరణకు ప్రస్తుత సహకారాని సై ప్రయత్నం చేస్తుందా ?

హుజూర్‌నగర్ తాలూకా రాజకీయ పాఠశాల

వెలిదండ, జూలై 18

హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి ఇలా ప్రకటిస్తున్నారు :

హుజూర్‌నగర్ తాలూకా, వెలిదండలో యీ నెల 25 నుండి 30 వరకు జిల్లాకమ్యూనిస్టు కమిటీ రాజకీయపాఠశాలను నడుపుతుంది. ఈ పాఠశాలకు సూర్యాపేట, మిర్యాలగూడెం; హుజూర్‌నగర్, మునగాలపరగణా తాలూకా కమిటీ సభ్యులంతా విద్యార్థులుగా ఆహ్వానించబడ్డారు.

పైకమిటీల సభ్యులంతా ఈనెల 24 వ తేదీ రాత్రికే వెలిదండ గ్రామం చేరుకోవాలి. ప్రతివిద్యార్థి రు 2/ లు చెల్లించు కోవాలి. అన్ని వసతులు ఉచితంగానే వుంటాయి.

తిరువూరు తాలూకా ఆయుర్వేద వైద్యులసభ

గంపలగూడెం, జూలై 21

తిరువూరు తాలూకా ఆయుర్వేద వైద్యమండలి తృతీయ వార్షిక మహాసభ గంపలగూడెం హైస్కూలు ఆవరణలో 19, 20 తేదీలలో జరిగింది. సభకు శ్రీ మల్లెల శోభనాచలచక్రవర్తిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ కవిరాజ్ మొహమ్మద్ సభను ప్రారంభిస్తూ ఆయుర్వేద వైద్యులందరికి రాష్ట్రియంతటా ఒకే సమయంలో రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఒకటి, రెండు మాసాలలోనే ఈ కార్యక్రమం ప్రారంభం కావలదని తెలియజేశారు. తెలంగాణాలో ప్రారంభించిన రిజిస్ట్రేషనుశాఖలో ఆంధ్ర జిల్లాలవారు పొల్గొనకూడదని చెప్పారు.

దాదాపు 80 మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొన్నారు.

రెండవరోజు వైద్యానికోపన్యాసాలు జరిగినవి.

కొద్ది మార్పులతో పూర్తి కార్యవర్గాన్నే ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

విజయవాడలో గ్రామీణ వైద్య శిక్షణకేంద్రంఏర్పరచాలని, రాష్ట్రంలోని ప్రతి పంచాయితీలోను ఆయుర్వేద వైద్యులను ఆరోగ్యప్రచారక కార్యక్రమాలలో సలహాదారులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

వారు "ధాత్రి సంఘ ప్రొటెక్షన్ నిర్మాణం, విద్యుత్ కేంద్రము, కార్మిక శాలనీలు, కోసినది తరచు నివారణ చర్యలు, విద్యాభివృద్ధిని గురించి మీరుగా తీర్మానాలు,

మెహతా కమిటీ సిఫార్సులు అంగీకరించని దుష్కృతం

క్లిష్టమవుతున్న ఆహార సమస్యపై కిసాన్ సభ కేంద్ర కౌన్సిల్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 12

ఆహారధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేయడం, ధరల స్థిరీకరణబోర్డును స్థాపించడం వంటి ఆహారధాన్యాల ఏచారణ కమిటీ సూచనలను ప్రభుత్వం అంగీకరించనందువల్లనే దేశంలో ఆహార పరిస్థితిలో ఇంతగా విమర్శిస్తున్నదని కేంద్ర కిసాన్ కౌన్సిల్ తీర్మానించింది. కౌన్సిల్ జూలై 6 న సమావేశమయింది. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆహార సమస్య దేశంలో ఇంతగా జటిలమవుతున్నప్పటికీ ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో పంటలు పాడయి కరువు ముంచుకొని వస్తున్నప్పటికీ కేంద్రప్రభుత్వం కృత్యనుగుణంగా కట్టుకొని పరిస్థితులు చేయిదాటిపోలేదని సంతృప్తి పడుతున్నందుకు కౌన్సిల్ తమ ఆక్షేపణ తెల్పింది.

తక్షణమే మూడెకటులో ధాన్యం కొని ఏర్పాట్లుచేసి రేషన్ వంద లు కుటుంబాల కొక చౌకధాన్యం డిపోను స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, దేశంలో ఆహార సమస్యపై అన్ని పార్టీలు, ప్రజాసంస్థలు ఐక్యంగా ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేసింది.

కేంద్రప్రభుత్వం కేరళకు రెండు 25 వేలటన్నులఆహారధాన్యాలుసప్లయి చేస్తానని చెప్పి, తుదకు సప్లయిని 12 వేల టన్నులకు తగ్గించివేయడం ఆందోళన కలిగిస్తుందని, తద్వారా రాష్ట్రమైన కేరళకు తగినంత ధాన్యం సరఫరా చేయడం కేంద్ర ప్రభుత్వవిధి అని మరొక తీర్మానం చేశారు. దక్షిణ ఆహారమండలి ఏర్పాటు చేసినప్పటికి, ఆంధ్ర మద్రాసు రాష్ట్రాలు సహాయనిరాకరణ చేస్తున్నందువల్ల, ఈ ప్రాంతంలో ఆహారపరిస్థితి యథాతథంగా వున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

సోవియట్ వ్యవసాయమంత్రి సంఘం ఆహ్వానాన్ని పురస్కరించుకొని సెప్టెంబరులో సోవియట్ పర్యటనకై ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని భారత కిసాన్‌సభ కేంద్ర కౌన్సిల్ నేడు తీర్మానించింది. ప్రతినిధివర్గంలో నల్గురుంటారు.

1. పశ్చిమబెంగాల్ కిసాన్‌సభ అధ్యక్షుడు శ్రీ భవానీసేన్ లేక, కేరళ కర్షక సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఆర్. మాధవమీనన్.

2. కౌన్సిలు సభ్యుడు గుంటూరు కాపయ్య లేక మాజీ పార్లమెంటు సభ్యుడు కాటేటి మోహనరావు.

3. ఉత్తరప్రదేశ్ కిసాన్‌సభ ప్రతినిధి ఒకరు.

4. ఉత్తరప్రదేశ్ కిసాన్‌సభ ప్రతినిధి ఒకరు.

శ్రీ భవానీసేన్ లేక పి. ఆర్. మాధవమీనన్‌ల్లో ప్రతినిధివర్గ నాయకుడుగా వుంటారు.

పసలపూడి పంచాయితీ ఉపఎన్నికలు

కమ్యూనిస్టు అభ్యర్థుల విజయం

పసలపూడి, జూలై 22

రామచంద్రపురం తాలూకా పసలపూడి గ్రామ పంచాయితీ ఉపఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు శ్రీ కాడి నూకరెడ్డి, శ్రీ కొప్పూరి రామిరెడ్డిగారు పోటీ లేకుండా ఎన్నికైనారు.

విద్యుచ్ఛక్తి పనివారల కోర్కెలు

బలపడుతూ కోపూరు బహిరంగసభ తీర్మానం

కోపూరు, జూలై 22

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి పనివారల కోర్కెలను బలపరుస్తూ, నెల్లూరులో రాత్రి ఇక్కడ మూడుకేల నుండి హాజరైన బహిరంగసభలో తీర్మానించారు. శ్రీ పెళ్ళూరి రామచంద్రారెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. సెక్రటరు ధర్మల్ ప్లేటెక్ పనివారు ఈ సభను ఏర్పాటు చేశారు.

శ్రీయుతులు జి. సి. కొండయ్య, అల్లూరి రంగయ్య, జి. వెంకటేశ్వర రావు, ఎన్. విజయకుమార్, ఇస్మాయిల్‌గార్లు ఈ సభలో ఉపన్యసించారు.

విద్యుచ్ఛక్తి పనివారలకోర్కెలను ఆగస్టు 27 వ తేదీ లోపుగా తీర్చుటకు యడలనమ్మె చేయాలని నిశ్చయించారు.




నిరాశ ఎందుకు ?
అది సహజమే, తెల్ల శిరోజములు మీ రూపును కళంకపర్చును కాని మీరు నిరాశ చెంద నక్కర్లేదు. లక్షలాది జనులు వలె, లోమ వాడి వడుచుడసంగాను సొగసుగాను వుండండి.
లోమ
వెండ్రుకలను సహజంగా వలుపుచేయు జగత్ప్రసిద్ధమైనది.
ఏజెంట్లు : విజయ మెడికల్ సిండికేట్, విజయవాడ - విజయనగరం

సులేఖ
ఫౌంటెన్ పెన్ సిరా
ప్రపంచంలో మేలైనది
సాల్వేజుట "N—100" తలిగివున్నది. ఎందుకు ధీగుడు నాతావంజులో. ఖరీదైన పెన్నులలో వాడడానికి ప్రత్యేకంగా తయారు చేయబడింది.
సులేఖ వర్క్స్ లిమిటెడ్.,
కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసు.

శిఖరాగ్ర స్థాయిలో భద్రతా సమితి

శాంతిని చిత్తశుద్ధితో వాంఛిస్తున్న వారికి మంచి అవకాశమని 'ప్రావదా'

లండన్, జూలై 24

నళ్సిమూసియాలో శాంతిస్థాపనను చిత్త శుద్ధితో వాంఛిస్తున్న వారందరికీ శిఖరాగ్ర స్థాయిలో భద్రతా సమితి సమావేశం జరగడం మంచి సదవకాశం కాగలదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావదా" నేడు చేర్కొన్నది.

శిఖరాగ్ర స్థాయిలో భద్రతా సమితి సమావేశం జరగాలన్న పశ్చిమదేశాల ప్రతిపాదనను కృశ్చేవ్ అంగీకరించిన విషయం పాఠకులకు విదితమే. అయితే ఈ సమావేశానికి శాశ్వత ప్రధాని నెహ్రూను, అరబ్ దేశాల ప్రతినిధులను ఆహ్వానించాలని కృశ్చేవ్ మరతుపెట్టడం, సమావేశం షామవారంనాడు జరగాలనడం పాఠకులకు విదితమే.

శిఖరాగ్ర స్థాయిలో భద్రతా సమితి సమావేశం జరగాలన్న పశ్చిమదేశాల ప్రతిపాదనను రష్యా అంగీకరించి నందుకు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి సోదర ప్రతినిధి గోష్ఠిలో హర్షం వెలిబుచ్చారు.

అయితే, ఈశిఖరాగ్ర సమావేశం సోమవారంనాడే జరగాలని రష్యా చేసిన సూచన "అవాస్తవికం"గా వుందని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

రేపు సోమవారంనాడు అమెరికా సమక్షంలో యిక్కడ (లండనులో) బాగ్దాద్ కూటమి దేశాల ప్రభుత్వాధిపతులు సమావేశం కానున్నారని, ఈ నిర్ణయం లోగడే తీసుకోబడిందని ఆయన తెలియజేశారు.

భద్రతాసమితిలో జరుగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత; అరబ్ ప్రభుత్వాల ప్రతినిధులు పాల్గొనాలని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదన జాగ్రత్తగా పరిశీలించవలసిన విషయంలో ఒకటని మాత్రం ఖచ్చితంగా కార్యాలయప్రతినిధి చెప్పారు.

ఇతర దేశాల ప్రతినిధులతో సమావేశంలో అవకాశం కల్పించాలా లేదా అన్నది భద్రతా సమితే నిర్ణయించుకుంటుందని ఆ ప్రతినిధి చెప్పారు.

బ్రిటన్, అమెరికా విభేదాలు

బాగ్దాద్ కూటమి భవిష్యత్తు విషయమై

లండన్, జూలై 24

బాగ్దాద్ కూటమి భవిష్యత్తు విషయమై బ్రిటన్, అమెరికా ప్రభుత్వాల మధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు పొడసూపాయని ఛార్జ్‌డ వియత్తుల వలన తెలుస్తున్నది.

సోమవారం నాడు ప్రారంభించనున్న బాగ్దాద్ కూటమి ప్రధానుల సమావేశంలో పాల్గొనేనిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ లేదు శుక్రవారమే లండను వస్తున్నారని తెలిసి, రాబోయే వర్గాల్లో ఈ భేదాభిప్రాయాలు మరింత పెల్లుబికాయి. అసలు ఈయన ఇంత ముందుగానే ఎందుకు వస్తున్నారో అర్థం కావడంలేదని ప్రధాని మాక్మిలన్ పక్షపు పత్రిక 'డెయిలీ టెలిగ్రాఫ్' రాసింది. కొత్త ఇరాక్ ప్రభుత్వ విధానాలను గురించి ఇంకా వివరంగా తెలిసేవరకూ బాగ్దాద్‌కూటమి భవిష్యత్తును నిర్ణయించరాదని బ్రిటిష్ ప్రభుత్వ వుద్దేశం.

కాని, ఇరాక్‌ని మినహాయించి టర్కీ, ఇరాన్, పాకిస్తాన్‌లను, బ్రిటన్, అమెరికాలను కలిపి వున్నదని ఛీఫ్లీలోని ఇరాక్ రాయబారి యమ్. ఎస్. ఆర్. రాధా కేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

ఇరాక్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటినుండీ రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న వారంతా కొత్తప్రభుత్వాన్ని తమతో పాటు బలపరుస్తున్నారని ఆయన అన్నారు.

ముస్లిం పక్షాలతో ఏర్పడిన విప్లవ పార్వభౌమాధికార సమితిలోని ఒకరు పాత ప్రభుత్వంతో చేరిపోయి కొత్తప్రభుత్వంతో పోరాడుతున్నాడని ఇటీవల జోర్డాన్‌నుండి వెలువడిన వార్తలో వీమాత్రం సత్యం లేదని ఇరాక్ రాయబారి తెలిపారు.

తృశ్చేవ్ సమ్మతికి బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి హర్షం

లండన్, జూలై 24

భద్రతా సమితిలో శిఖరాగ్ర సమావేశం జరగాలన్న పశ్చిమదేశాల ప్రతిపాదనను రష్యా అంగీకరించి నందుకు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి సోదర ప్రతినిధి గోష్ఠిలో హర్షం వెలిబుచ్చారు.

అయితే, ఈశిఖరాగ్ర సమావేశం సోమవారంనాడే జరగాలని రష్యా చేసిన సూచన "అవాస్తవికం"గా వుందని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

రేపు సోమవారంనాడు అమెరికా సమక్షంలో యిక్కడ (లండనులో) బాగ్దాద్ కూటమి దేశాల ప్రభుత్వాధిపతులు సమావేశం కానున్నారని, ఈ నిర్ణయం లోగడే తీసుకోబడిందని ఆయన తెలియజేశారు.

భద్రతాసమితిలో జరుగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత; అరబ్ ప్రభుత్వాల ప్రతినిధులు పాల్గొనాలని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదన జాగ్రత్తగా పరిశీలించవలసిన విషయంలో ఒకటని మాత్రం ఖచ్చితంగా కార్యాలయప్రతినిధి చెప్పారు.

ఇతర దేశాల ప్రతినిధులతో సమావేశంలో అవకాశం కల్పించాలా లేదా అన్నది భద్రతా సమితే నిర్ణయించుకుంటుందని ఆ ప్రతినిధి చెప్పారు.

శిఖరాగ్ర చర్చలు

మూడోసారి ప్రకటన

లండన్, జూలై 24

భద్రతాసమితిలో ఇప్పటికి సభ్యత్వంగల దేశాలుగాని, శిఖరాగ్ర సమావేశంలో యింకా ఏ దేశాలు పాల్గొంటాయో అందరికీ తెలిసేలా సాధ్యంకాదని ప్రధాని మాక్మిలన్ మేము కామన్స్ సభలో మాట్లాడినపుడు చెప్పాను.

భద్రతాసమితి శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకై నాకు ఆహ్వానం పంపుతారా అనిఒక లేబర్ పార్టీ సభ్యుడు ప్రశ్నించాడు. అందుకు సమాధానం చెప్పుతూ, శిఖరాగ్ర సమావేశ రూపం ఎలా వుండాలో ఒక ఒప్పందానికి రాకుండానే ఆ సమావేశంలో ఏ రాష్ట్రాలు పాల్గొనాలో చెప్పడం తొందరపాటు కాగలదని మాక్మిలన్ పేర్కొన్నారు.

నూతన ప్రభుత్వానికి ఛీల్లీలోని రాయబారి విధేయత

న్యూఢిల్లీ, జూలై 24

భారతదేశంలోని ఇరాక్ రాయబార కార్యాలయం నూతన ఇరాక్ ప్రభుత్వానికే విధేయతను కలిగి వుంటుందని ఛీల్లీలోని ఇరాక్ రాయబారి యమ్. ఎస్. ఆర్. రాధా కేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

ఇరాక్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటినుండీ రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న వారంతా కొత్తప్రభుత్వాన్ని తమతో పాటు బలపరుస్తున్నారని ఆయన అన్నారు.

"సోషలిస్టు వారం"

హైద్రాబాద్, జూలై 24

సోషలిస్టుపార్టీ ఈనెల ఆగస్టు 8 నుండి 14 వరకూ సోషలిస్టు సప్తాహం జరపడానికి నిర్ణయించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయంవారు ప్రకటించారు. ఆగస్టు 9 వ అమర వీరుల దినం జరుపుకొంటారు. ఈ వారంలో సభ్యులను చేర్పించడం ఇతర ఉద్యమాలను నడపడం చేస్తారు. (వి. వి.)

నూతన ప్రభుత్వానికి ఛీల్లీలోని రాయబారి విధేయత

న్యూఢిల్లీ, జూలై 24

భారతదేశంలోని ఇరాక్ రాయబార కార్యాలయం నూతన ఇరాక్ ప్రభుత్వానికే విధేయతను కలిగి వుంటుందని ఛీల్లీలోని ఇరాక్ రాయబారి యమ్. ఎస్. ఆర్. రాధా కేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

ఇరాక్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటినుండీ రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న వారంతా కొత్తప్రభుత్వాన్ని తమతో పాటు బలపరుస్తున్నారని ఆయన అన్నారు.

ఓమన్‌లో విప్లవ పరిస్థితి

సైనిక కాళ్ళబేరి ప్రకటన

మస్కాట్, జూలై 24

ఓమన్‌లో విప్లవపరిస్థితి చాలవిషమరూపం ధరిస్తూందని సుల్తాన్ సైనిక కాళ్ళబేరి ప్రకటన చేశాడు.

ఓమన్‌లోని తిరుగుబాటుదారులు ఇజీపల పట్టినుండి సింహళాళంలోని బ్రిటిష్ గూఢచారులతో దాడులు జరుపుతున్నారని తెలుస్తూంది. ఈ దాడులు యిప్పటికే కాస్త చాలకాలంగా కొనసాగుతున్నాయనికూడా ఆ ప్రకటనలో వుంది.

తిరుగుబాటు దారులతో పోరాడే ఓమన్ సుల్తాన్ సమతమవుతున్నాడు. గత సంవత్సరకాలంగా తిరుగుబాటు దారులను అణచడానికి బ్రిటిష్ వారి అండతో సుల్తాన్ సైన్యాలు తీవ్రప్రయత్నాలు చేస్తున్నాయి. కాని లాభంలేకపోతోంది.

తిరుగుబాటుదార్లు సంవత్సరం క్రితం, ఓమన్‌లో బ్రిటిష్‌వాళ్ళు నిర్మించుకున్న వైమానికస్థావరాలను (నూనె గొట్టాల) తెగ్గొట్టారు. దీనితో నాబరా పొందిన బ్రిటిష్ గుత్తాధిపతుల పెట్రోలియం డెవలప్‌మెంటు కంపెనీ ఇటీవల ఓమన్ ఆంతరంగిక పరిణామాల పట్ల చాల భయాందోళనలను వ్యక్తంచేస్తున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

ఓమన్ సంక్షిప్త చరిత్ర

మధ్యప్రాచ్యంలో నూనె పుష్కలంగా లభించే ప్రాంతాలలో ఓమన్ ఒకటి. ఓమన్ అరేబియా సముద్రానికి ఆగ్నేయంగా వున్న చిన్న దేశం. దానికి పశ్చిమోత్తరంగా క్వాకార్ ప్రాంతం, ఉత్తర దక్షిణ భాగాలలో అబూధాబీ, ఏడెన్ రక్షిత ప్రాంతాలూ వున్నాయి. వైశాల్యం: 156,900 చదరపు కిలో మీటర్లు, జనాభా కిలక్షల 80 వేలు. ఖాగా నూనె లభ్యమయ్యే ఓమన్ ప్రాంతంలోని బురామి ఒయాసిస్సును అయినా కాడికిదోచుకోవాలని కొన్ని సంవత్సరాలుగా ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు. ఓమన్ ప్రజలపై నేటికీ రాయల్ వైమానిక దళాలకు చెందిన విమానాలు దాడులు జరపడం సర్వ జన విదితం. 1955 లో బ్రిటిష్‌వాళ్ళు బురామి ఒయాసిస్సు ప్రాంతంలో ప్రవేశించి, స్వాతంత్ర్యే సిద్ధిని పోరుసల్పుతున్న ఇమామ్ (నుల్లాహ్) ను ఓమన్ రాజధాని నుండి బహిష్కృతుణ్ణి చేశారు. 1957 లో సామ్రాజ్యవాదుల దోపిడిని సహించక ఓమన్ ప్రాంతంలోని ప్రసిద్ధ జిరోఇమ్ కొండలు తిరుగుబాటు చేశాయి.

మైకా కార్మికులకు రు. 12 వేలు పరిహారం

గూడూరు, జూలై 28

"సిలికాసిస్" జబ్బుతో పనిచేయలేక నిలబడిపోయిన ఆయగురు మైకా కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కృష్ణా మైనింగ్ కంపెనీ యజమానులు లేబర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రాఘవరెడ్డి, కార్మిక నాయకులు శ్రీ సి. పి. సుబ్బుస్వామిగార్ల సమక్షంలో రు. 12 వేలు నష్ట పరిహారం చెల్లించారు.

నష్టపరిహారం వివరాలు: తూర్పు ముక్కల వెంకట్రామయ్య రు. 2960, సజ్జా చిన్నయ్య రు. 2852; మాతంగి చిన వెంచలయ్య రు. 1764; ఓజిలి వెంకటయ్య రు. 1008 (వీరు చిమిర్తి వాస్తవ్యులు): కటుకం వర సయ్య రు. 2100; తిలారి ఆదెయ్య రు. 1891.

ఈ ఆయగురు పది సంవత్సరాలు మొదలు ఇరవై సంవత్సరాలవరకు గనిలో పనిచేశారు. "సిలికాసిస్" జబ్బుతో పనిచేయలేక నిలబడిపోయి ఇండ్లవద్ద వుంటున్నారు.

వీరు కాక, కలిచేడు కళ్యాణరామా, సీతారామా మైకా గనుల లోను, ఊటుకూరు వీరాంజనేయ, తూర్పు పూండ్ల, శ్రీనివాస కార్బన్ గనులలోను, పనిచేసే కలవల వెంచలయ్య, పుట్టా చిన్నయ్య, ముత్యాల రామయ్య, చిముకుగుంట వెంకలయ్య పనిచేయలేక నిలబడిపోయి ప్రమాదకస్థితిలో వున్నారు.

ఇటలీ ప్రధాన మంత్రి జూలై 29, 30 తేదీల్లో ఐసెన్‌హోవర్‌ను కలుసుకొని మాట్లాడుతారు.

శాంతి మహాసభ

(2 వ పేజీ తరువాయి)

ఇంకా తీవ్రం కావాలని మహాసభ కోరతూంది.

ఈ సందర్భంలో అమెరికన్, బ్రిటిష్ ప్రజలపై ప్రత్యేక బాధ్యత ఉంది.

నిరాయుధీకరణపై మహాసభ ప్రకటన

నిరాయుధీకరణ విషయమై మహాసభ చేసిన ప్రకటనలో ఇలా ఉంది:

అధునాతన ఆయుధాల విధ్వంసక శక్తి నానాటికి పెరుగుతూంది. అణ్వస్త్ర నిలవలు ప్రతి దేశంలోనూ ఏర్పడుతున్నాయి. రాకెట్ ఆయుధ స్థావరాలనునిర్మిస్తున్నారు. ఈ సందర్భంలోవిదేశాలజాతీయసార్వభౌమాధికారాలను భగ్నం చేయడం మాడా జరుగుతూంది. స్వల్పకారణాలైన యుద్ధాస్త్రాలఅరగుట్టుగల కేంద్రాలు ఈ విధంగా ఏర్పడుతున్నాయి.

బ్రిటన్, ఆర్కిటిక్ రంగాలపై హైడ్రోజన్ బాంబులతో విమానాలు ఎగరడమూ, పశ్చిమ జర్మనీ దక్షిణ కొరియా సేనలకు అణ్వాయుధాలను సమకూర్చడమూ, అణుయుద్ధ ప్రమాదాన్ని తీవ్రం చేస్తున్నాయి. దీనికి ఇప్పుడు పశ్చిమాసియాలో ఘటనలు తోడయ్యాయి.

యుద్ధానికి దారి తీస్తున్న ఈ పరిస్థితులను తక్షణం అరికట్టాలి. ఇందుకు అత్యవసరమయిన తొలి చర్య అణ్వాస్త్ర పరీక్షలను వేమరతుగా, తక్షణం నిలిపివేయడం.

ఏ సాకుతోనూ ఈ పరీక్షలను కొనసాగించడానికి వీల్లేదు. ఇప్పటికే ఈ పరీక్షలను కొనసాగిస్తున్న అమెరికా బ్రిటనులు తమపై చాల పెద్ద బాధ్యత ను పెట్టుకొంటున్నాయి. ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలాంటి మరి కొన్ని దేశాలు కూడా అణ్వాయుధాలను తయారు చేయగలవనడం ప్రమాదకరమైన హస్వధ్యాశాలతో మహాసభ తన అభిప్రాయం తెలిపింది.

కార్మిక కార్యకర్తల సమావేశం

గుంటూరు, జూలై 28

గుంటూరు జిల్లాలో వివిధ కార్మిక సంఘాల్లో పనిచేస్తున్న పార్టీ కార్యకర్తల సమావేశం ఆగస్టు 8 వ తేదీ గుంటూరులో జరుగుతుంది. సమావేశం 8 వ తేదీ ఉదయం 7 గంటలకే ప్రారంభమవుతుంది. కనుక 8 వ తేదీ రాత్రికే గుంటూరు చేరుకోవాలి. పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఆఫీసుకు వచ్చే సమావేశస్థులు తెలియజేయవచ్చు.

అన్ని కేంద్రాలనుండి కార్యకర్తలను పంపేందుకు తాలూకా కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆయా యూనియన్లకు సంబంధించి, కేడెస్‌ర్కొన్న సమస్యలపై ఏవిధమైన జరగాలి 1953 లో గా అన్ని శాఖల ప్రతినిధులతో సమావేశం ప్రపంచ నిరాయుధీకరణ మహాసభ జరగాలి.

సైనిక వ్యయం తగ్గించగలిగితే నిజమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని కొందరంటారు. ఇది నిజంకాదు. శాంతియుత పరిశ్రమలపై పెట్టుబడి మళ్ళిస్తే అన్ని శాఖల వారికీ ప్రయోజనం చేకూరుతుంది.

పెర్నాల్ ముగింపు ప్రసంగం

తీర్మానాలను శ్రీమతి రాజేశ్వరి సెక్రటేరియట్ ద్వారా ప్రకటించారు. ఈ సభ ముగిసిన తరువాత సుప్రసిద్ధ బ్రిటిష్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జె.డి.బెర్నాల్ చేసిన ముగింపు ప్రసంగం చేశారు. అణ్వాయుధాలతో మండిన అమెరికా సేనలు ఇంకా లెబనాన్‌లోనే ఉన్నాయనీ, అందువల్ల ప్రమాదం ఇంకా ఉందనీ అభిప్రాయపడ్డారు. శిఖరాగ్ర సమావేశం జరగాలన్న సోవియట్ ప్రతిపాదనకు అయిదు శాఖలు మద్దతు తెలియజేశాయనీ, ఇది ఎంతో ప్రోత్సాహకరమైన విషయమనీ ఆయన అన్నారు.

కొండరు నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా కృష్ణాపురం పంచాయితీకి క్రింద వివరించబడిన సీమెంటు పైపులు శుద్ధమైన చేయబడిన సీలువేసిన కొండర్లు విజయవాడ కంపెనీలనుండి కొరడమైనది. పైపులు కృష్ణాపురం పంచాయితీ ఆఫీసుకు డెలివరీ ఇవ్వబడెను. మొదటికి రు. 5 లు జీవాటాలు చెల్లించబడెను. పదరు జీవాటాలు రశీదును చెంతకు తెచ్చి జతపరచి పంపబడెను. చెంతర్లు ది 4-8-58 సాయంత్రం 5 గంటలకు మా ఆఫీసుకు చేరబడెను. ఆకే రోజు సాయంత్రం 4 గంటలకు తెరవబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనబడెను.

వివరము లు:

కరణం	మొత్తం	పరిమాణం
మీటరు	పొడవు	
2 అం.	68 అం.	18
3 అం.	15 అం.	8
1 అం.	141 అం.	47
9 అం.	204 అం.	88

ఇట్లు,
గుర్రపట్ల వెంకటరత్నం మ్యూనిసిపాలు.
మెంబరు, కృష్ణాపురంపంచాయితీ.
25-7-58.

కువాయత్‌కు పెద్ద యెత్తున బ్రిటిష్ సైన్యాల తరలింపు

అరబ్ రిపబ్లిక్‌తో కలిసిపోకుండా ఒత్తిడిచేసే నేనిమిత్తం

బీరుట్, జూలై 24

చమురు గనులు విస్తారంగా వున్న రాజ్యం కువాయత్‌లో గత రెండు రోజులుగా పెద్దఎత్తున బ్రిటిష్ సైన్యాలను దింపుతున్నారు. కువాయత్ రాజు ఐక్యఅరబ్ రిపబ్లిక్ అనుకూల నైఖరి నవలంబించి అధ్యక్షుడు నాజర్‌తో సంప్రదించుతూండగా సైప్రస్, కెన్యాలనుండి బ్రిటిష్ సైన్యాలు వచ్చి దిగాయి.

కెబనాన్‌లో వున్న బ్రిటిష్ రాయబార కార్యాలయం కువాయత్‌కు అనుమతి పత్రాలు యివ్వకుండా పూర్తిగా నిలిపివేసింది.

కువాయత్ రాజుపైన తిడి తీసుకురాబడానికే బ్రిటిష్ సైనిక బలాలను అక్కడ దింపారని చాలామంది వర్గాలవారు అంటున్నారు. కువాయత్ రాజు వాజర్‌తో సంప్రదింపులు ప్రారంభించే వరకి బ్రిటిష్ ప్రభుత్వం తలక్రిందులై పోయిందనీ, ఎల్లప్పుడూ కువాయత్ తమ ప్రాబల్యం నుండి దాటిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ఈ తీవ్రవిధానాలకు దిగిందనీ వీరు తెలియపుచ్చుతున్నారు.

కువాయత్‌లో ప్రసిద్ధిపొందిన చమురుగనులున్నాయి. ఖనిత్వరానికి 6 కోట్ల 50 లక్షల టన్నుల మేరకు ఇక్కడ లభ్యమవుతుంది. బ్రిటిష్‌కు కావలసిన క్రూడాయిల్ పరిమాణాలో 1/6 భాగం ఇక్కడనుండే లభించుతుంది. ఈ గనులన్నీ బ్రిటిష్ ఆధీనంలో ఉన్నాయి.

చమురు మింజుకలే బ్రిటిష్ కువాయత్‌కు 80 కోట్ల పౌండ్లు బాకీ ఉంది. ఈ డబ్బంతా ఇంగ్లండ్ బ్యాంకులో ఉంది.

ఈ డబ్బును తీసుకోడానికి కువాయత్ రాజు ఎంత ప్రయత్నించినప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వం పడనివ్వటంలేదు.

ఆగస్టు రెండవ వారంలోగాని సాధ్యపడదా?

సమితి సమావేశం గురించి ఢిల్లీలో అభిప్రాయం

న్యూఢిల్లీ, జూలై 24

భద్రతాసమితి ప్రత్యేకసమావేశం ఒకటే జరగడమే భావ్యమైతే, ఆగస్టు రెండవ వారంలో జరగవచ్చు పని ఇక్కడ దౌత్య వర్గాలలో అనుకుంటున్నారు.

ఈ సమావేశంలో శ్రీ నెహ్రూ పాల్గొంటారని సర్వత్రా అంగీకరిస్తున్నారు. అయితే ఆయనతో శ్రీకృష్ణ మీనన్‌కూడా వెడతారో లేదో మాత్రం ఇంకా నిర్ధారణ కాలేదు. సమావేశం న్యూయార్క్‌లో జరగడం భారతదేశానికి అంగీకారయోగ్యమైనప్పటికీ, ఈ సమావేశం వెనివాలోగాని, యూరప్‌లోని యితర రాజధానుల్లోగాని జరిగితే బాగుంటుందని భారత ప్రభుత్వం తలుస్తోంది.

భారతదేశాన్నికూడా విధిగా సమావేశానికి ఆహ్వానించాలని సోవియట్ ప్రధాని పట్టుబట్టినందువల్ల ఇక్కడ హర్షం వెలిబుచ్చుతున్నారు.

సోవియట్ ప్రధాని పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనను అంగీకరిస్తూ యిచ్చిన జవాబుకు అమెరికా ఏమి సమాధానం యిస్తుందా అని ఇక్కడ ఆసక్తి చూపుతున్నారు.

నవవైనాంతో దౌత్యసంబంధాలను వెలకొల్పుకోవానికి కాంబోడియా అంగీకారం తెలిపింది.

రష్యా ప్రతిపాదనకు హామర్‌షెల్డ్ అంగీకారం

మాస్కో, జూలై 24

రష్యా ప్రతిపాదించిన శిఖరాగ్ర చర్చలలో తాను తప్పక పాల్గొనగలనని ఐరాస ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డ్ ఐరాస లోని సోవియట్ ప్రతినిధి ఆర్కాడీసోబలోవ్‌కి వ్రాసిన లేఖలో తెలియజేశారని వేడిక్కడ 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

హామర్‌షెల్డ్‌కు ఐరాస పరిశీలనా సంఘు ప్రతిపాదనలు

బీరుట్, జూలై 24

లెబనాన్‌నుండి అమెరికా సేనలు తక్షణమే వైదొలగేందుకు అనువుగా ఐరాస పరిశీలనాసంఘం కార్యకలాపాల్ని విస్తృత పరచేందుకై పరిశీలన సంఘంవారు ఐరాస కార్యదర్శి హామర్‌షెల్డ్‌కు, నిర్దిష్టమైన ప్రతిపాదనల్ని సూచించారని సేనేమి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఐసెన్‌హోవర్ సమాలోచనలు

వాషింగ్టన్, జూలై 24

అమెరికా విదేశాంగ విధానాలను నిర్ణయించే అత్యున్నతాధికార సంస్థ అయిన జాతీయ రక్షణ సమితితో ఐసెన్‌హోవర్ నేడు చర్చలు జరిపారు. సోవియట్ ప్రధాని నేతి గురించి ప్రధానంగా చర్చ జరిగింది. సోవియట్ ప్రధానికి పంపవలసిన సమాధానాన్ని ఐసెన్‌హోవర్, డల్లెస్ లిపి తయారు చేస్తున్నారనీ, ఇది పూర్తి అయిన వెంటనే బ్రిటన్, ఫ్రాన్స్‌లతో సంప్రదిస్తారనీ ప్రభుత్వ పత్రికా కార్యదర్శి జేమ్స్ సి. హగర్టీ విలేకరులకు తెలియజేశారు.

రష్యా ప్రతిపాదనకు హామర్‌షెల్డ్ అంగీకారం

మాస్కో, జూలై 24

రష్యా ప్రతిపాదించిన శిఖరాగ్ర చర్చలలో తాను తప్పక పాల్గొనగలనని ఐరాస ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డ్ ఐరాస లోని సోవియట్ ప్రతినిధి ఆర్కాడీసోబలోవ్‌కి వ్రాసిన లేఖలో తెలియజేశారని వేడిక్కడ 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

హామర్‌షెల్డ్‌కు ఐరాస పరిశీలనా సంఘు ప్రతిపాదనలు

బీరుట్, జూలై 24

లెబనాన్‌నుండి అమెరికా సేనలు తక్షణమే వైదొలగేందుకు అనువుగా ఐరాస పరిశీలనాసంఘం కార్యకలాపాల్ని విస్తృత పరచేందుకై పరిశీలన సంఘంవారు ఐరాస కార్యదర్శి హామర్‌షెల్డ్‌కు, నిర్దిష్టమైన ప్రతిపాదనల్ని సూచించారని సేనేమి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

బాగ్దాద్ కూటమి కార్యాలయం టర్కీకి మార్పు

అంకారా, జూలై 24

ఇంతవరకు ఇరాక్ రాజధానియైన బాగ్దాద్‌లోవున్న బాగ్దాద్ కూటమి కార్యకర్తల కార్యాలయాన్ని ఇప్పుడు టర్కీ రాజధాని అంకారాకు మార్చుకొనని ఇక్కడి రాజకీయవర్గాల వలన తెలుస్తూంది. ఈ కూటమి ప్రధాన మంత్రుల సమావేశం లండనులో జరిగేటప్పుడు ఈ విషయం గురించి కూడా చర్చిస్తారు.

కొత్తరకం వరివిత్తనాల పథకం

హైద్రాబాద్, జూలై 24

ఖమ్మం కరీంనగర్లు జిల్లాలలో తమ్ణం చాటి కాటదారు వరి రకాలను వ్యాప్తిలోకి తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసింది. (వి. వి.)

ఇంపాదకవర్గం: కొండూరు వీరరాఘవాచార్యులు (అధ్యక్షులు); బాధ్యులు కాటంరాజు వెంకటేశ్వర్లు, పేరూరు జగన్నాథరావు - ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్: విశాలాంధ్ర విద్యా భవన కార్యవర్గ కాటంరాజు వెంకటేశ్వర్లు, ముద్రణాలయం: శ్రీ కృష్ణ ప్రింటర్స్, విజయవాడ - 2.